# విశ్వసించడమనగా నేమి?

రక్షింపబడడానికి సమాచారం అందించే, ఉత్సాహపరచే, అధికారపూర్వకమైన మార్గం యొక్క ఉదాహరణ అపొ. 16:25-34లో ఉంది: అది ఫిలిప్పీలోని చెరసాలనాయకుడు అతని కుటుంబం యొక్క మార్పు. కఠినమైన ఆ చెరసాల నాయకునికి, దెబ్బలు తిన్న ఖైదీల పట్ల ఏ విధమైన సానుభూతి లేదు; వారి వీపులపై బట్టలు తొలిగించవచ్చు. మానవత్వమన్నది ఏ కోశానాలేని ఆ చెరసాల నాయకుని మనస్సులో ఒక విషయం మాత్రం ఉంది: అతని పై అధికారులు అధికమైన భద్రతా ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేశారు. తత్ ఫలితంగా పౌలు సీలలను లోపల గదిలో బంధించియుంచడం మాత్రమేగాక, వారి కాళ్లను సయితము బొండలో బిగించియుంచాడు.

భూకంపంవలన చెరసాల నాయకుడు ఆందోళన చెందాడు – ఆ భూకంపం ఎంత భయంకరమైనదంటే, దానితో చెరసాల పునాదులు అదిరాయి, తలుపులన్నీ తెరుచుకున్నాయి, అందరి బంధకాలు ఊడిపోయాయ్. కాని ఎవరూ పారిపోలేదని చెరసాల నాయకుడు తెలిసికున్నప్పుడు అతనికి ఏమీ అంతుపట్టలేదు. వెంటనే, లోకాన్ని తన ఆధీనంలో ఉంచుకొన్నవాడు, ఆ సర్వశక్తుడు, తనచే కొరడాలతో కొట్టబడి బొండలో కాళ్లు బిగింపబడిన ఇద్దరితోనూ ఉన్నట్టు అతడు గ్రహించాడు. అవకాశం తమకు లభించినప్పుడు చెరసాలలోనుండి తప్పించుకొని పోని మనుష్యులు వీరు! దోషభరితులైన ఖైదీలు సయితం పారిపోకుండా ఏదో అదృశ్యమైన శక్తి పని చేసినట్టు అతడు భావించాడు! ప్రపంచం యొక్క మహత్తరమైన శక్తి బాగా కొట్టబడిన ఆ యిద్దరి వ్యక్తుల పక్షంగా ఉన్నట్టు స్పష్టంగా ప్రత్యక్షమయ్యింది. మహత్తరమైన ఆ శక్తి తన పక్షంగా కూడా ఉండాలని చెరసాల నాయకుడు, భయపడినవాడై కోరాడు! తాను అలక్ష్యం చేసిన ఆ మనుష్యులను అతడు గౌరవింపనారంభించాడు. మహత్తరమైన ఈ విశ్వంయొక్క శక్తికి ఆ యిద్దరు వక్తలైయున్నట్టు అతడు గమనించాడు! ఆ మనుష్యుల యొక్క మాటలను ప్రతిఘటించ కూడదని ఆ చెరసాల నాయకునికి అక్కడ జరిగిందేదో ఒప్పించింది. వారు సెలవిచ్చిందేదైనా అంగీకరించడానికి అతడు సిద్ధపడ్డాడు. భయపడ్డాడు. భయముతో వణకుతూ, ప్రపంచపు ఏలికనుండి ఆమోద ముద్ర పొందిన ఆ యిద్దరి మనుష్యుల యెదుట అతడు పడ్డాడు, చెరసాలలోనుండి వారిని వెలుపలికి తోడుకొనివచ్చి, “అయ్యలారా, రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను?” అని అడిగాడు.

అయితే అతని భావమేమి? భూకంపం యొక్క మరణ భయంనుండి తప్పింపబడడమనా? ఒకవేళ అతని మనస్సులో ఉండియున్నట్టయితే, క్రీస్తులో ఉన్న విమోచనకు అతని మనస్సును పౌలు త్రిప్పియున్నాడు. ఎందుకంటె భూకంపములనుండి రక్షణను క్రీస్తు వాగ్దానం చేయలేదు. ప్రభువైన యేసు యొక్క రక్షణ రెండు రకాలైనది: (1) పాపము యొక్క దోషమునుండి విడుదల (మత్తయి 26:28; లూకా 19:10; యోహాను

8:24; అపొ. 22:16) మరియు (2) "రాబోవు ఉగ్రతనుండి," నరకంనుండి విడుదల (1 థెస్స. 1:10; మత్తయి 25:41; మార్కు 9:47, 48 చూడు).

"రక్షింపబడుటకు" అని కర్మార్థమైన భాషను చెరసాల నాయకుడు ఉపయోగించడంలో ఒక ముఖ్యమైన సత్యం వ్యక్తపరచబడింది. ఒక పాపి తన్ను తాను రక్షించుకోలేడు, కాని తనకు వెలుపటనున్న ఎవరో ఒకరి మీద సంపూర్ణంగా ఆధారపడవలసి యుంటాడు. ఒక వ్యక్తి సొంత నీతి కార్యాలద్వారా రక్షించుకో గలిగియున్నట్టయితే, అతనికి క్రీస్తు ప్రభువు అవసరముండదు. "నా కొరకు మరణించడంలో నీవు సదుద్దేశం కలిగియున్నావు కాని నీ (మరణం) బలి నాకు అవసరం లేదు" అని నీవు క్రీస్తుతో చెప్పవచ్చు. నిజానికి, ఏ నరుడును తన పాపాల్లో ఏ ఒక్కదాని దోషంనుండి కూడా అతడు విడిపించుకో లేడు. "నీవు క్షమింపబడ్డావని" దేవుడు మాత్రమే చెప్పగలడు. గనుక, రక్షణ అనేది తన వశంలో లేదని గ్రహించిన చెరసాల నాయకుడు దాని దగ్గరకు వినయంగాను, క్రమంగాను నడుస్తున్నాడు.

మరోవైపు, "చేయు" అనే పదాన్ని అతడు వినియోగించినప్పుడు, అతడు మరొక గొప్ప సత్యాన్ని కూడా వ్యక్తపరచుతున్నాడు. సంపూర్ణతయందు, తన రక్షణకు పాత్రుడుగా ఎంచబడడంలో పాపి కనుపరచిన ఏ యోగ్యత లేదు (ఎఫెసీ. 2:8, 9). తన చిత్తాన్ని "జరిగించే"వారిని (మత్తయి 7:21), తనకు విధేయులైనవారిని రక్షకుడే రక్షిస్తాడు (హెబ్రీ. 5:9). సరిగా ఉపదేశింపబడిన పాపి, ఆజ్ఞలను గైకొనడంలో ఏ విధంగాను అతిశయపడడు (లూకా 17:10). తన యోగ్యతను బట్టి కాక, తాను కృపచేతనే రక్షింపబడిన పాపియని ఎల్లవేళలా అతనికి తెలుసు. రక్షణను అతడు సంపాదించుకోలేడు (రోమా 4:4, 5; ఎఫెసీ. 2:8, 9).

"నేను" అనే పదాన్ని చెరసాల నాయకుడు వాడినప్పుడు మరియొక ముఖ్యమైన సత్యం ఉచ్చరింపబడింది. "నేను" అనే పద ప్రయోగంలో – రక్షింపబడడానికి హేబెలు లేక అబ్రాహాము, లేక మోషే లేక సిలువమీద దొంగ ఏమి చేశాడో అడగడం లేదని సూచిస్తుంది. "నేను" అని అనడంలో "రక్షింపబడడానికి ఒక పాపి నేడేమి చేయాలి – పితరుల యుగంలో కాదు, యూదా మతంలో కాదు, బాప్తిస్మమిచ్చు యోహాను కాలం కాదు, ప్రభువైన యేసు క్రీస్తువారి వ్యక్తిగత పరిచర్య కాలంలో కాదు, కాని యిప్పుడు నా కాలంలో" అని తెలుపుతోంది. "నేను శిశువుగా ఉన్నప్పుడు భక్తిగల నా తల్లి నాకు చిలకరింపు యిప్పించిన దానిమీద నేను ఆధారపడడం లేదు. నేను చనిపోయిన తరువాత నా బంధువో, స్నేహితుడో నా కొరకు బాప్తిస్మం పొందేదానిమీద గాని, నా కొరకు (మాస్) పూజలు చేయించడం మీదగాని నేను ఆధారపడలేదు. నేను ఏమి చేస్తానో దానిమీదనే నేను ఆధారపడియుంటానని అలాటి పదం వ్యక్తపరచుతుంది." "నేను" అనేది విషయాన్ని తనకు సంబంధించిందిగా చేస్తుంది.

చెరసాల నాయకుడు "తప్పక చేయవలసిన" అనే పదాన్ని వాడాడు – మధ్య రాత్రియందు అతడు వణకుతున్న భీతిచెందినవాడు – రక్షణను గూర్చిన సిఫారసులనో లేక అభిప్రాయాలనో అతడు వినదలచుకో లేదని – అది సూచిస్తుంది. అవసర మయ్యిందాన్ని మాత్రమే అతడు వినగోరాడు, "తప్పక" జరిగించవలసిన వాటినే తెలిసికొనగోరాడు.

"ఏమి" అనే అతని పద ప్రయోగం "చేసి తీరాలి" అనేది దానియందు గుప్తమైనదాన్ని కొనసాగించునదై ఉంది. ఇంతకు అతదేమంటున్నాడంటే – "అవసరమైన సంగతులు – ఒకటి, రెండు, మూడు అనే రూపంలో – ప్రత్యేకించి తెలియజేయి," అని (అంటున్నాడు). అతనికి సామాన్యాంశాలు అవసరంలేదు, సువార్తికుడు అసలు విషయానికి రావాలని అతడు కోరుతున్నాడు. మొత్తం మీద అతడు ఎంతటి తెలివైన ప్రశ్న అడుగుతున్నాడో! అందులో ప్రతి పదము ప్రాముఖ్యమైనదే.

సందేహానికి తావియ్యని నేరైన సువార్తికుల జవాబు: "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము" అనేది ప్రసంగం ఆరంభించక మునుపు విషయమంతటిని క్రోడీకరించి సంక్షిప్తంగా వారు ఈ మాటలు తెలిపారు (అపొ. 16:32). ఇక చెప్పబోయే దాని సారాంశమంతా ఆ మూడు పదాల్లో వారు చెప్పారు. వారి జవాబు వానిని కలవరపరచి, "ప్రభువైన యేసు ఎవరు?" అని అడిగేలా చేసియుంటుంది. "యేసు" అనే పేరు చెరసాల నాయకుడు వినియుండకపోవచ్చు, అద్వితీయ సత్య దేవుని పేరు కూడా అతడు వినియుండకపోవచ్చు. అందువలన, వెంటనే "దేవుని వాక్యము" పూర్ణమైన వివరాలతో, చెరసాల నాయకుడు అడిగిన ప్రత్యేకమైన సూచనలతో ప్రకటింపబడింది.

"సర్వమైయున్న" క్రీస్తుచేతనే రక్షణ ప్రసాదింపబడుతుందని (యోహాను 14:6; అపొ. 4:12; కొలస్సీ. 3:11; 1 కొరింథీ. 1:30 చూడు), ఆయనయందు పాపి "సంపూర్ణుడుగా" చేయబడతాడని కొందరు అర్థం చేసికొంటారు (కొలస్సీ. 2:10) "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము" అనే దానిలో ఏదియు విడిచిపెట్టక, క్రైస్తవుడు అవ్వడానికి ఒకనికి కావలసినదంతా అందులోనే చేర్చబడిందని వారంటారు. ఒకడు స్పాంజిలో ఉన్న నీటిని పిండివేసినట్టుగా, "విశ్వాసముంచుము" అనే పదాన్ని ఒకడు పిండివేయలేదు. అలాటి విధానం "విశ్వాసం మాత్రమే" అనే భావన కలిగిస్తుందని ఊహించడం, అపొ. 16:31 యొక్క సువార్తికుని, దైవ ప్రేరేపితమైన, క్రొత్త నిబంధనను అపార్థం చేసికొన్నట్టే "విశ్వాసం మాత్రమే" అనేది ఎవనిని రక్షించదు (యాకోబు 2:19, 24; యోహాను 12:42ను చూడు).

వేలకొలది మంది శ్రోతల యెదుట జరిగిన మత సంబంధమైన చర్చలో, "విశ్వాసం మాత్రమే"నని ప్రకటించే సువార్తికుడు, "... విశ్వసించు నీవు రక్షింపబడుదువు" అని చెప్పి – "అందులో ఒక్క నీటి బొట్టు కూడా లేదు, అందులో ఒక్క నీటి బొట్టుకూడా లేదు" అని పాడనారంభించాడు. ఆలాగును అతడు బాప్తిస్మాన్ని హేళన చేయ ప్రయత్నించాడు. అతని వ్యతిరేకించినవాడు, "మారుమనస్సును గూర్చి అందులో ఒక మాటైనా లేదు, మారుమనస్సును గూర్చి అందులో ఒక మాటైనను లేదు" అని పాడుతూ తనను ఎదిరించిన వానికి విశ్వాసపు లోటును కనుపరచాడు. "విశ్వాసం మాత్రమే" అనే ప్రసంగీకుని ప్రకారం, ఒకడు మారుమనస్సు లేకుండ కూడా రక్షింపబడగలడు. అయితే మారుమనస్సు అవసరమని "విశ్వాసం మాత్రమే" అనే ప్రసంగీకుడు ఉపదేశించినందున ఆ వ్యత్యాసాన్ని గమనించిన శ్రోతలు అతడెంత ఏకరీతిగా లేని స్థితిలో ఉన్నాడో, బాప్తిస్మం పట్ల అతడెట్టి ద్వేష బుద్ధిని కనుపర్చుతున్నాడో గ్రహించగలిగారు.

"దేవుని వాక్యము"లోని సంగతులను దైవ ప్రేరేపితులైన సువార్తికులు చెరసాల

నాయకునికిని, అతని యింటివారికిని బయలుపర్చుతూ, యేసునందు విశ్వాసముంచడాన్ని గూర్చి మాత్రమేగాక మారుమనస్సు బాప్తిస్మాన్ని కూడా బోధించారు. తాను అమర్యాదగా చూచిన దైవజనుల యొక్క గాయాలను కడగడంలో చెరసాల నాయకుడు తన మారుమనస్సును ప్రదర్శించాడు. పైగా తాను ఆ రాత్రి గడియలోనే బాప్తిస్మం పొందినట్టు చెప్పుతోంది. ఈ మొత్తాన్ని వీక్షించిన మీదట "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము" అనే ఆ తొలి జవాబు వద్దకు వెళ్లి "విశ్వాసముంచుము" అనే పదం విశాలమైన భావం కలిగియున్న పదంగా, మూటగా కట్టబడిన పదంగా, కనీసం: నమ్మిక, మారుమనస్సు, మరియు బాప్తిస్మం కలిగియున్న పదంగా ఉపయోగింపబడింది.[1] మరల, "నమ్ము" అనే స్వల్పమైన ఆజ్ఞలో సువార్తికుల యొక్క భావమేమో ఒకడు గ్రహించినట్లయితే, అంతా కలిపి వారు ఒక్క మాటలో చెప్పినట్టు గ్రహించుకోగలడు.

బాప్తిస్మానికి బదులు చిలకరింపును స్వీకరించేవారు, చెరసాల నాయకుడు చెరసాల లోనే బాప్తిస్మం పొందాడని, అందునుబట్టి ముంచడం జరుగకపోవచ్చునని అంటారు. ఏదియెలాగున్నా, చెరసాలలోనే బాప్తిస్మం జరిగినట్టు లేఖనాధారం లేదు. ఎందుకంటె సువార్తికులు "వెలుపలికి" తేబడ్డారు (16:30). ప్రసంగం చేయబడింది, బాప్తిస్మం జరిగింది, తరువాత సువార్తికులు "లోపలికి," చెరసాల నాయకుని యింటిలోనికి తేబడ్డారు. (16:34). చెరసాల గది, చెరసాల నాయకుని యింటికి మధ్య ఎక్కడో బాప్తిస్మం జరిగింది. చిలకరింపును సమర్థించే ఏ సంగతి సూచింపబడలేదు.

"మనం ముంచడంచే బాప్తిస్మ మిచ్చి," దానివలన సత్యాన్ని రాజీ చేస్తాం అని కొందరు నేడు అంటున్నారు. "పండ్లతో చక్కగా నమలుటవలన నమలతాం," "ముద్దు పెట్టుకొనడం వలన ముద్దు పెట్టు కొంటాం" అని ఒకడు చెప్పవచ్చు. (నీట) ముంచడం కంటె బాప్తిస్మం యిచ్చే వేరు మార్గం లేదు. "ముంచడం ద్వారా బాప్తిస్మం యిస్తున్నామంటే" – బాప్తిస్మానికి ఒకటి కంటె ఎక్కువ మార్గాలున్నట్టు గుప్తమైయుంటుంది.

కొందరు బాప్తిస్మం యొక్క "పద్ధతిని" గూర్చి మాట్లాడతారు, బైబిలు ఏ పద్ధతిని యివ్వదు. తమాషాగా చెప్పాలంటే King James Versionలో ఉన్నట్టు అపొ. 16:33లో "straightway" అంటే "నిటారుగా" ముంచారనవచ్చు. అయితే అక్కడ భావం మాత్రం "వెంటనే" అని; నీటిలో దేహాన్ని ఎలా ముంచారనేదాన్ని ఆ లేఖన భాగం సూచించలేదు. అనేక పద్ధతులు – (ముందుకు, వెనక్కి, నిటారుగా, క్రిందికి) బాప్తిస్మంలో ఉపయోగింపబడి యుండవచ్చు. కాని ఏదీ ప్రత్యేకించి చెప్పబడలేదు. ఏ పద్ధతి వినియోగించాలనేది దేవుడు ప్రత్యేకించి చెప్పలేదు; అది బాప్తిస్మమై – అంటే ముంచడమైయుండాలని ఆయన శాసించాడు.

చిలకరించేవారు కొన్ని సార్లు చెరసాల నాయకుని యింటివారందరు బాప్తిస్మం పొందరనే వాస్తవాన్ని అవకాశంగా తీసికొని అక్కడ కొందరు శిశువులుండాలని అంటారు. అయితే, అతని యింటివారందరు ప్రసంగం వినడానికి తగిన వయస్సు గలవారైయుండి (16:32), తరువాత బాప్తిస్మం పొంది ఆనందించగలవారైనట్టును లేఖనం తెలుపుతుంది (16:34). లేఖనాన్ని పరిశీలించిన తరువాత, ఈ వివరణలో శిశు బాప్తిస్మం చేర్చబడలేదనే తీర్మానానికి ఒకడు రావలసియుంటుంది.

చెరసాల నాయకుని మార్పు బాప్తిస్మాన్ని గూర్చి రెండు గొప్ప సత్యాలను చూపుతోంది. మొదటిది, బాప్మిస్మమనే కార్యం జరిగేవరకు ఆందోళన పిరికితనం ఉంది. ఆ తరువాత మాత్రమే చెరసాల నాయకుడు అతని యింటివారు ఉపశమించి, ఆనందించి, అర్థ రాత్రి భోజనం చేశారు. అపొస్తలుల కార్యగ్రంథంలోని రికార్డు – ఏ పాపియైనా ప్రభువైన యేసునందు విశ్వాసముంచి, బాప్తిస్మం పొందేవరకు తిని త్రాగినట్టు లేదు. రెండవది, ఈ వర్ణనలో అర్థరాత్రిలోనే అది జరిగింపబడియున్నందున బాప్తిస్మం ఆలస్యం చేయబడలేదనే వాస్తవం బాప్తిస్మం యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది. క్రొత్త నిబంధన ప్రసంగంలో ఆ ఆజ్ఞ యొక్క ఒత్తిడి చూపించబడింది. ప్రత్యేకమైన సందర్భంవరకు బాప్తిస్మాన్ని నిలుపు చేయడం, లేక ఉదయకాలపు వెలుగువరకు ఆలస్యం చేయడం రక్షణను అంతవరకు ఆలస్యం చేయడమే ఔతుంది.

---

సూచనలు

[1]అపొ. 16:31లోనే యిది వర్తిస్తుంది, కాని “నమ్ము” అని లేఖనాల్లో కన్పించే ప్రతిదానిలో అలాకాదు. ఉదాహరణకు, యాకోబు 2:19లో “దయ్యములును నమ్మి వణకుచున్నవి” అని చెప్పినప్పుడు, దయ్యములు దేవునికి ఏ విధమైన విధేయత కనుపరచునట్లు చేర్చబడియుండలేదు.